# Seethadri sikaharana lyrics in Telugu

శీతాద్రి శిఖరాన్న  పగడాలు తాపించు

మా తల్లి నత్తునకు నీరాజనం

కె0పైన నీరాజనం

భక్తి      కెం పైన నీరాజనం

యోగీ0ద్ర హృదయాన మ్రోగేటి మాతల్లి

బాగైన అందెలకు నీరాజనం

బంగారు నీరాజనం

భక్తి పొంగారు నీరాజనం

నెలతాల్పు డెందాన  వలపు వీణలు మీటు

మాతల్లి     గాజులకు నీరాజనం

రాగాల    నీరాజనం

భక్తి తాళాల    నీరాజనం

మనుజాళి హృదయాన తిమిరాలు తొలగి0చు

మాతల్లి నవ్వులకు నీరాజనం

ముత్యాల నీరాజనం

భక్తి నృత్యాల నీరాజనం

చెక్కిళ్ళ కాంతితో కిక్కిరిసి అలరారు

మా తల్లి ముంగురుల నీరాజనం

రతనాల నీరాజనం

భక్తి జతనాల నీరాజనం

పసి బిడ్డలను చేసి - ప్రజనెల్ల పాలించు

మాతల్లి చూపులకు నీరాజనం

అనురాగ నీరాజనం

భక్తి కనరాగ నీరాజనం

పగడాలు మరపించు ఇనబింబ మనిపించు

మాతల్లి కుంకుమకు భక్తి నీరాజనం

నిండిన నీరాజనం

భక్తి మెండైన నీరాజనం

ఏటి పిల్లల వోలె గాలి కల్లల నాడు

మాతల్లి కురులకు నీరాజనం

నీలాల నీరాజనం

భక్తి భావాల నీరాజనం

జగదేక మోహిని  సర్వేశు గేహిని

మా తల్లి రూపులకు నీరాజనం

నిలువెత్తు   నీరాజనం

భక్తి నిలువెత్తు   నీరాజనం

\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`\`

**Download All Type PDF: [https://pdfseva.com/](https://pdfseva.com/)**